నువ్వు సిన్నోడివి సుదరిసినంబాబూ! నా న్చెపుతా నినుకో. నువ్వు మేస్త్రీటుకోరటు వరండాల్లో యీది కుక్కలాకూకున్న రోజుల్లో నిన్ను పైకితీసింది నాను. నాను పోయేక అంతో డివి కావాలనుకునే వోణ్ని. ఏం నాభం? ఆ గుడ్డి సతిగాడు నీ కంచంలో కాలెట్టేడు. ఆడి పెళ్ళానికి జబ్బుచేస్తే ఏలకి ఏలు కరుసు సేసింది నాను. ఆ ఎదవ తమ్ముడికి ఎంబిబియస్సుకి దొనేసను కట్టింది నాను. ఆడి మిల్లుకీ, సినిమాహాలుకీ లైసెన్సులు తెచ్చింది నాను. ఆడి అప్ప మొగుడ్ని సంపించేస్తే, కేసు కామాపు చేయించింది నాను.

కన్నకొడుకుని సూసుకున్నట్లు సూసుకున్నాను. ఏఁన్నాబం! ఎనక దెబ్బ కొట్టేసేడు. ఆడు సైర్మెనవతానంటే నాను కాదంటానా? ఆ కుర్చీలో నానే కూకుండబెట్టే వోణ్ని. కానా ఎదవ ఆడి గవురవం నిలబెట్టుకోనేదు; నన్ను నిలబెట్టుకోనీనేదు.

ఇపు డెంతేడిసి ఏట్నాబం? నేను మాటాణ్ను. అసల్నాకు మాట్లంటే అసయం. నాక్కావలసింది పని. నువ్వు తపస్సే సేస్తావో, తన్నులే తింటావో నాకు తెల్దు. కాన్నా కేసు సిలబెట్టు. ఆడికాడ మూడువేలూ పుచ్చుకున్నమాట్నిజం. ప్రోనో ట్రాసిన మాటకూడా కాదన్ను. ఆడికేదో అవసరమొస్తే తిరిగిచ్చేసేను. వడ్డి ఆ డడగానేదు, నా నివ్వానేగు. మాకూమాకూ వడ్డీలెప్పుడూ లేవు.

డబ్బిచ్చినప్పుడు నాను ప్రోనోటుకూడా అడగనేదు. అప్పు డాడే 'నా పెళ్ళాం గుళ్ళో కెళ్ళినాది. తాళాలు దాని

